3వ పాఠం అక్టోబరు 11-17

# కృప యొక్క జ్ఞాపిక చిహ్నములు

సబ్బాతు మధ్యాహ్నము అక్టోబరు 11

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెహోషువ 3; సంఖ్యా 14:44; లూకా 18:18-27; యెహోషువ 4; యోహాను 14:26; హెబ్రీ 4:8-11.**

**కంఠతవచనం : "ఎట్లనగా యెహోవా బాహువు బలమైనదని భూనివాసులందరు తెలిసికొనుటకును, మీరు ఎల్లప్పుడును మీ దేవుడైన యెహోవా యందు భయభక్తులు నిలుపుటకును, మేము దాటువరకు మీ దేవుడైన యెహోవా తానే మా యెదుట ఎఱ్ఱ సముద్రమును ఎండ చేసినట్లు మీరు దాటు వరకు మీ యెదుట యొర్దాను నీళ్ళను ఎండ చేసెనని చెప్పి యీ సంగతి వారికి తెలియపరచవలెను" (యెహోషువ 4:23,24).**

పోలీసు అధికారి సూచనలిస్తున్నాడు. ఆ అధికారి అడుగుచున్న వాహనము నడుపుటకు ఇచ్చిన ప్రభుత్వ అనుమతి పత్రములను జాన్ చూపించవలసి వచ్చెను. అదే సమయములో ఆ ప్రభుత్వ అనుమతి పత్రములున్న అతని డబ్బుల పర్సు ఇంటి యొద్ద మరచిపోయినట్లు గుర్తుకు వచ్చింది. జాన్ ఆ విషయాలను పోలీసు అధికారికి వివరిస్తున్నాడు. అయితే నీవు చేసే పని ఏమిటని ఆ అధికారి జాన్‌ను అడిగెను. నేనొక అధ్యాపకుడను అని జాన్ జవాబిచ్చెను. జాన్ నేరము చేసిన దానికి గుర్తుగా ఒక చీటీ ఇచ్చి దీనిని అపరాధ రుసుమును వసూలు చేసే చీటీగా భావించవద్దని ఆ అధికారి జాన్‌కు చెప్పెను.

అయితే నీవు చెల్లించబోయేది అపరాధ రుసుము కాదు గాని, ఏదైనా మనము నేర్చుకోవాలనుకున్నప్పుడు కొంత రుసుము చెల్లిస్తాము. దానిని చదువు చెప్పినందుకు చెల్లించే రుసుము అని అంటారు. ఇప్పుడు నీవు ప్రభుత్వము ఇచ్చిన అనుమతి పత్రములను మరచిపోకుండా నీ వెంట తీసుకొని వెళ్ళుటకు, నేర్చుకొనుటకు నీవు చెల్లిస్తున్న ట్యూషన్ ఫీజు ఇది. క్షేమముగా వెళ్ళి రమ్మని ఆ అధ్యాపకునికి పోలీసు అధికారి చెప్పెను.

నిరంతరము మన దృష్టిలో లేనట్టి విషయాలను, మానవులముగా వాటిని మరచిపోయే స్థితిలో మనముంటాము. ఎవరైనా ఫోను చేస్తే తిరిగి వారితో ఫోనులో మాట్లాడుట మరచిపోతాము. మనము పెంచే మొక్కలకు నీరు పోయడం మరచిపోతాము. కొంతమందికి పుట్టిన దిన శుభాకాంక్షలు తెలియపర్చుట మరచిపోతాము. ఈ పట్టికకు అంతముండదు. అనేక విషయాలలో మనము మరచిపోతూ ఉంటాము. అయితే మన ఆధ్యాత్మిక అవసరాలను గూర్చి మరచిపోవుట వలన ఏదో చిన్న అపరాధరుసుమును చెల్లిస్తే తీరిపోయే విధముగా కాకుండా చాలా తీవ్రమైన పర్యవసానములను ఎదుర్కొనవలసి వస్తుంది. ఏలయనగా మన శాశ్వతమైన భవిష్యత్ జీవితమునకు సంబంధించిన వ్యవహారములో మనందరము ఉన్నాము.

ఈ వారం హెబ్రీయులు యోర్దాను నదిని దాటి అవతల ఒడ్డుకు చేరినప్పుడు వారికి ఎదురైన అనుభవాలనుండి ఏమి నేర్చుకొనగలమో అధ్యయనము చేయుదము.

– అక్టోబరు 18, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుదము.

## ఆదివారం అక్టోబరు 12

### యోర్దాను నదిని దాటుట

**యెహోషువ 3:1–5 మరియు సంఖ్యా 14:41–44 చదువుడి. ఇశ్రాయేలీయుల ముందు సంభవించబోయే పరిణామములకు ప్రత్యేకముగా సిద్ధపడియుండుడి అని దేవుడు వారిని ఎందుకు అడిగెను?**

.......................................................................................................

యెహోషువ గ్రంథములో నిబంధన మందసమును గురించి మొట్ట మొదటిసారిగా పేర్కొనడం జరిగింది. ఇంతవరకు పాతనిబంధన గ్రంథములోని వివరణ ప్రకారము మందిరమును గూర్చి మాట్లాడినపుడు మాత్రమే మందసమును గూర్చిన ప్రస్తావన వచ్చింది. (నిర్గమ 40:21) అది కూడా సీనాయి నుండి ఇశ్రాయేలీయుల ప్రయాణమై వెళ్ళే సందర్భములోను పేర్కొనబడెను (సంఖ్యా 10:33–36) మరొకసారి కానానును జయించాలని ప్రయత్నము చేసి విఫలము చెందిన సందర్భములోను మందసము యొక్క ప్రస్తావన వచ్చెను (సంఖ్యా 14:44) ఇశ్రాయేలీయుల మందిరములో మందసము అతి పవిత్రమైన వస్తువు. దానిలో 3 భాగాలున్నవి. ప్రతి భాగము ఇశ్రాయేలీయులకు దేవునితో ఉన్న ప్రత్యేక బాంధవ్యమును గూర్చి వివరించుచున్నది (1) పదియాజ్ఞలు కలిగియున్న రెండు పలకలు (2) ప్రధాన యాజకుడైన అహరోను యొక్క కఱ్ఱ (3) మన్నాతో నిండిన గిన్నె (నిర్గమ 16:33; హెబ్రీ 9:4)

“మందసము మరియు యోర్దాను నదిని దాటుటకు జరిగిన సిద్ధపాటు ఇశ్రాయేలీయులకు వారంతట వారు కానాను దేశములోనికి ఆ సమయములో ప్రవేశించుట లేదు అని వారిని వారు గుర్తు చేసుకున్నారు. దేవుని యొక్క చిత్త ప్రకారము మరియు ఆయన నిర్దేశించిన సమయమును పాటించినప్పుడే వారికి విజయము లభించును. అక్కడ నేను నిన్ను కలిసికొని కరుణా పీఠము నుండియు, శాసనములు గల మందసము మీద నుండు రెండు కెరూబుల మధ్య నుండియు, నేను ఇశ్రాయేలీయుల నిమిత్తము మీకాజ్ఞాపించు సమస్తమును నీకు తెలియచెప్పెదను” (నిర్గమ 25:22, సంఖ్యా 7:89) మందసము యొక్క కదలికలను అనుసరించి ఇశ్రాయేలీయులు వారి గుడారములనుండి కదలవలెను. అనగా ఇశ్రాయేలీయుల ముందు మందసము కదలివెళ్ళి, విజయమునకు నడిపించబడుచున్నదని కానానులో ప్రవేశించును.

"సాంక్టిఫై" (యెహోషువ 3:5) లేక "కాన్స్క్రేట్" అనే పదము మందిరములో యాజకులు వారి పరిచర్యను ఆరంభించముందు పవిత్ర పరచబడినట్లు (నిర్గమ 28:41; నిర్గమ 29:1) ఇక్కడ కూడా పవిత్రపరచే విధానమును అనుసరించాలనే భావమును ఆ పదము సూచించుచున్నది. దేవుడు సీనాయి యొద్ద ఇశ్రాలీయులందరు పవిత్రపరచుకొనవలెననే నియమము విధించెను (నిర్గమ 19:10,14). ఈ విధమైన పవిత్ర పరచబడిన సమర్పణను చేసుకొనాలనుకుంటే ముందుగా పాపమును విడిచి, ఆచార సంబంధమైన అపవిత్రములన్నింటిని తొలగించుకొనాలి. అటువంటి ఆజ్ఞ సంఖ్యా 11:18లో కనిపిస్తుంది. దానిప్రకారము దేవుని యొద్ద నుండి సంభవించు ఒక అద్భుతమును వారు చూచెదరు. అట్టి సిద్ధపాటు యుద్ధములో పోరాడుటకు ముందుగా కూడా చేసుకొనవలెను. (ద్వితియో 23:14) ఇశ్రాయేలీయుల కొరకు దేవుడు యుద్ధము చేయకముందు వారు వారి యొక్క ప్రభుభక్తిని దేవునికి తెలియపరచి దేవుడే వారి సేనాధిపతియని ఆయనపై వారి నమ్మకమును చూపించాలి.

కానాను దేశ ప్రజలను ఆదేశము నుండి తరిమి దానిని ఇశ్రాయేలీయులకు ఇస్తానని చేసిన వాగ్దానము నెరవేరుచున్నదని ఇశ్రాయేలీయులు నమ్మునట్లుగ యోర్దాను నది దాటే అద్భుత కార్యము ద్వారా దేవుడు నిరూపించబోవుచున్నాడు. యోర్దాను నది గుండా ఆరిన నేల మీద ఇశ్రాయేలీయులను నడిపించిన దేవుడు ఆ భూమిని కూడా వారికి ఒక వరముగా ఇవ్వగలడు.

**ప్రతిసారి దేవుడు యోర్దాను నదిలోని నీరును వేరు చేయలేదు. ప్రతి విషయములోను దేవుడు కనిపించే విధముగా కలుగచేసుకొనలేదు. మన పక్షాన కూడా ఆధ్యాత్మిక సిద్ధపాటులో ప్రవేశించునట్లు దేవుడు సహాయము చేస్తాడని మీరనుకొనుచున్నారా?**

**సోమవారం** **అక్టోబరు 13**

## సజీవుడైన దేవుని యొక్క అద్భుత కార్యములు

**యెహోషువ 3:6-17 చదువుడి. అద్భుతమైన రీతిలో యోర్దాను నదిని దాటి వెళ్ళుటమనే చర్య మనము సేవిస్తున్న దేవుని స్వభావమును గూర్చి ఏమి చెపుతుంది?**

..............................................................................................

యోర్దాను నదిని దాటిన విషయమును గూర్చి యెహోషువ 3:5లో వాడిన హెబ్రీ పదము "నెఫ్ల ఓట్" అనగా అద్భుతములు 'సూచకక్రియలు' అనే భావము వచ్చే విధముగా 'మానవాతీతమైన దైవశక్తి క్రియల రూపములో ఒక అద్వితీయమైన రీతిలో ప్రదర్శించబడెను' (కీర్తన 72:18; కీర్తన 86:10) అటు తరువాత కాలములో ఇశ్రాయేలీయులు అవకాశము వచ్చినప్పుడెల్లా దేవుడు చేసిన అద్భుత కార్యములను, ఆయన నడిపించిన విధానములను

జ్ఞాపకము చేసుకొని, వాటిని ధ్యానించి ఆయనను స్తుతించెడి వారు (కీర్తన 9:1) యెహోవా దేవుని గూర్చి ఆయా దేశములలో ప్రకటించేవారు. (కీర్తన 96:3) ఐగుప్తులో సంభవించిన తెగుళ్ళు (నిర్గమ 3:20; మీకా 7:15) ఎఱ్ఱ సముద్రమును దాటినప్పుడు దేవుడు అరణ్యములో వారిని నడిపించిన విషయములను (కీర్తన 78:12-16) వీటన్నింటిని మహా అద్భుత కార్యములుగా వారి స్మరణకు తెచ్చుకొనేవారు.

సర్వలోకమును సృష్టించిన దేవుడు తాను చేసిన సృష్టికే పరిమితము కాకుండా ఉన్నవాడనే సత్యమును బైబిలు గ్రంథకర్తలు గుర్తించి సాక్ష్యమిచ్చియున్నారు.

సర్వశక్తిమంతుడైన దేవునికి దేనిని సాధించాలనుకున్నా ఆయనకు అసాధ్యమైన విషయము కాదు (హెబ్రీ పదము బహు ఆశ్చర్యకరముగా చేయ సమర్థుడు అనే భావము కలిగియున్నది). (యిర్మీయా 32:17) దేవుని నామము ఆయన స్వభావము చెప్పశక్యము కానిది (న్యాయాధి 13:18) దేవుని గూర్చి తెలుసుకొనుట అనునది మనకు అసాధ్యమైనది.

మానవులను రక్షింపజాలని ఇతర దేశముల దేవుళ్ళు, దేవతలతో పోల్చిచూచినప్పుడు (కీర్తన 96:5) బైబిలు దేవుడు సజీవుడు శాశ్వత కాలము జీవించువాడు, చలించువాడు మరియు ఆయనను వెంబడించు వారి పక్షమున నిలిచి సమస్యలకు పరిష్కారములను ఇచ్చి ఆదుకొనువాడని ఆయన నమ్మదగిన దేవుడని అంగీకరించుటకు యోగ్యుడు (యెషయా 44:8).

ప్రవక్తయైన జెకర్యా "నెఫ్లఓట్" అనే పదమును తన వ్రాతలలో పొందుపరచి, బబులోను దాస్యమునుండి విమోచింపబడిన తరువాత ఇశ్రాయేలీయుల యొక్క భవిష్యత్తు ఏవిధముగా ఉండనైయున్నదో సూచించెను. యెరూషలేము పట్టణము పూర్తిగా నాశనము చేయబడిన దశలో ఉండగా జెకర్యా ఆ పట్టణము యొక్క భవిష్యత్తును గురించి ఈవిధముగా వ్రాసెను. యెరూషలేము పట్టణము పూర్తిగా తిరిగి నిర్మింపబడును. ముసలివారు ఆ పట్టణము యొక్క వీధులలో కూర్చుందురు. బాలబాలికలు అక్కడ ఆటలాడుకొందురు అని వర్ణించెను.

"సైన్యములకు అధిపతి యెహోవా సెలవిచ్చునదేమనగా – ఆ దినములందు శేషించి యున్న జనులకిది ఆశ్చర్యమని తోచినను నాకును ఆశ్చర్యమని తోచునా? యిదే యెహోవా వాక్కు. సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా తూర్పుదేశములో నుండియు, పడమటి దేశములో నుండియు నేను నా జనులను రప్పించి, రక్షించి యెరూషలేములో నివసించుటకై వారిని తోడుకొని వచ్చెదను. వారు నా జనులైయుందురు. నేను వారికి దేవుడనైయుందును. ఇది నీతి సత్యములను బట్టి జరుగును" (జెకర్యా 8:6-8).

**లూకా 18:18-27 చదువుడి. "ఏది అసాధ్యమైనదిగా కనిపిస్తుందో దాని విషయమై దేవునియందు నమ్మికయుంచుడని తన శిష్యులను ప్రోత్సహిస్తూ వారికి యేసు ఏ విధముగా జవాబు ఇచ్చెను?"**

మంగళవారం అక్టోబరు 14

## జ్ఞాపకముంచుకొనుడి

**యెహోషువ 4 చదువుడి. ఒక జ్ఞాపక చిహ్నమును నిర్మించుడి అని ఇశ్రాయేలీయులను దేవుడు ఎందుకు అడిగెను?**

..........................................................................................................

ఒక చిహ్నముగ చూపించుటకు ఈ రాళ్ళను ఉపయోగించెను. హెబ్రీ పదమైన 'నెష్లఓట్' ను సాధారణముగా 'ఆశ్చర్యము' కలిగించే అనే భావము వచ్చే విధముగా వాడబడిన హీబ్రూ పదము. దేవుడు చేసిన అద్భుత కార్యములను సూచించుటకు కూడా ఆ పదము వాడబడెను అని నిన్నటి దినములోని పాఠములో నేర్చుకున్నాము. ఉదాహరణకు ఐగుప్తులో వచ్చిన తెగుళ్ళు దేవుడు చేసిన ఆశ్చర్యకార్యముల క్రిందకే వస్తాయి (నిర్గమ 7:3; ద్వితీయో 4:34) ఆ హీబ్రూ పదము లోతైన భావమును తెలియపర్చుటకు 'చిహ్నము' లేక 'గురుతు'గా కనిపిస్తుంది. బాహ్యముగా కనిపించే గురుతులో ఒక ఉత్తమమైన, యదార్ధ విషయము ఉ ంటుంది. ఉదాహరణకు, రంగుల ధనుస్సు ఒక నిబంధనకు చిహ్నముగా ఉన్నది (ఆదికాం 9:12,13) ఇశ్రాయేలీయుల ఇండ్ల ద్వారబంధపు రెండు నిలువు కమ్ముల మీదను పై కమ్మి మీదను చల్లిన రక్తము కూడా ఒక గురుతే (నిర్గమ 12:13) అదే విధముగా చాలా ప్రాముఖ్యముగా 'సబ్బాతుదినము' సృష్టికి మరియు దేవుని యొక్క పరిశుద్ధ సన్నిధికి ఒక చిహ్నముగా ఉన్నది. (నిర్గమ 31:13,17; యెహెజ్కేలు 20:12).

ఇక్కడ చిహ్నము ఒక జ్ఞాపికగా ప్రతి తరములోని ప్రజలకు గుర్తు చేస్తూ ఎఱ్ఱ సముద్రమును దాటి వెళ్లిన అద్భుత కార్యము సహాయపడుతుంది. 'మెమోరియల్' (జకరాన్) జ్ఞాపకార్ధముగ అనే పదము గుర్తు పెట్టుకొనుట అనే భావము నిచ్చే హీబ్రూ పదము 'జకర్' నుండి వచ్చినది. అది కేవలం ఇప్పుడు ఎటువంటి క్రియకు సంబంధము లేకుండా, గత కాలములో సంభవించిన ఏదైనా గొప్ప కార్యమును మాత్రమే గుర్తు చేస్తుంది. (ద్వితియో 5:15; ద్వితియో 8:2) రాళ్ళను జ్ఞాపక చిహ్నములుగ ఏర్పాటు చేయడము (ఆదికాం 28:18-22) మరియు కొన్ని ప్రశ్నలను లేవనెత్తే ఆచారములు కూడా ఈ కోవకు చెందిన జ్ఞాపకార్ధ చిహ్నములే. (నిర్గమ 12:26,27; ద్వితి 6:20-25) ఇట్టి జ్ఞాపకార్ధ చిహ్నములను ఏర్పాటు చేయుట పాతనిబంధన కాలములో సర్వసాధారణముగా జరిగిన విషయమే. దేవుడు ఘనమైన కార్యములు ఇశ్రాయేలీయుల మధ్య జరిగించి వాటి ద్వారా అర్ధవంతమైన జవాబులను వర్తమానములను వారికి అందించేవాడు. అయితే ప్రతిసారి అటువంటి ఘనకార్యములను పదేపదే చేయనవసరము లేకుండా ప్రజలు గత కాలము నాటి సంఘటనలను జ్ఞాపకముంచుకొని గుణపాఠములను నేర్చుటకు వీలుగా దేవుడు ఈ జ్ఞాపిక చిహ్నములను ప్రవేశ పెట్టెను. అది గత కాలములోను, భవిష్యత్తులోను దేవుని నడుపుదల ఏవిధముగా ఉండనైయున్నదో గుర్తు చేసి అది ఆయనను వెంబడించుటకు సహాయపడును.

అందుచేత జ్ఞాపిక చిహ్నముగా "ఎన్నిక చేయబడిన వస్తువు లేక విషయము శాశ్వతముగా నిలిచియుండేదై యున్నదనియు నిరంతరము నిలిచి యుండేదై యున్నవని జ్ఞాపిక చిహ్నము యొక్క భావమైయున్నది.

ఈ జ్ఞాపిక చిహ్నములు చాలా అవసరము. ఈ రాళ్ళతో సంబంధమేమిటి? జ్ఞాపిక చిహ్నములు తెలియజేసే విషయాన్ని గ్రహించాలి. యావెహ్ సువార్త మానమును గ్రహించాలి. విశ్వాసమును జీవించే విధముగా ఆదిమ విలువలు, దీక్ష పట్టుదల కోల్పోకుండా ముందుకు సాగాలి. బైబిలు సత్యాలను మన కొరకు మన పూర్వీకులు నమ్మలేదు. వారి కొరకు వారు వారి విశ్వాసమును కాపాడుకొనిరి. ఆవిధముగా మనమును చేయవలెను.

**ప్రభువుతో మీ విశ్వాసయాత్ర ప్రారంభించినప్పటి నుండి నీ వ్యక్తిగత జ్ఞాపిక చిహ్నములలో కొన్ని ఏమిటి? జ్ఞాపకముంచుకొనుటకు ఆయన మనకేమి చేసెను?**

**బుధవారం** **అక్టోబరు 15**

## మరచిపోవుట

**యెహోషువ 4:20-24 చదివి ఈ వాక్యాలతో పోల్చి చూడుడి. న్యాయాధి 3:7; 8:34; కీర్తన 78:11; 45:17; ద్వితీ 8:2,18. యెహోవా దేవుని కార్యాలను జ్ఞాపకము చేసుకొనుట ఎందువలన ప్రాముఖ్యము?**

.......................................................................................................

ఒక మనిషిలో యెహోషువ 4:23 తీసుకొని వచ్చే మార్పును గమనించండి. ఇశ్రాయేలీయులందరు యొర్దాను నదిని దాటు వరకు వారి యెదుటనే 'ఆ నది ఎండిపోవడం సంభవించినది. ఈ వివరణకు విరుద్ధముగా ఎఱ్ఱ సముద్రము 'మనముందు' ఎండిపోవుట చూస్తున్నాము. మనముందు ఎండిపోవుట అనగా ఇశ్రాయేలీయులలో మొదటి తరము వారు మహా నిర్గమములో పాల్గొనిరని దాని అర్థము. ఈ రెండు సంఘటనలను అనుభవపూర్వకముగా గ్రహించిన వారు రెండు వేర్వేరు తరాలకు చెందిన ఇశ్రాయేలీయులే. రెండవ తరము వారు తల్లిదండ్రులిచ్చిన సాక్ష్యములను ఆధారము చేసుకొని వారంతట వారు యొర్దాను నదిని దాటి ఆవలి ఒడ్డుకు వెళ్ళేటపుడు అనుభవముతో వారి తల్లిదండ్రులు సాక్ష్యమిచ్చిన దానిని తిరిగి కనుగొన్నారు.

సాధారణముగా మానవ జాతికి మరచిపోవుడమనేది సహజలక్షణముగా సంక్రమిస్తుందని గ్రహిస్తాము. అయితే ఆధ్యాత్మిక భావముతో గనుక ఆ విషయాన్ని గమనిస్తే మరచిపోవడమనే లక్షణము తీవ్ర పరిణామములకు నడిపించును.

నేడు కూడా మనమొక ప్రత్యేకమైన ప్రజలముగా మనకున్న ప్రత్యేక గుర్తింపును కాపాడుకొనవలెనని అసాధారణమైన పరిచర్య చేయు నిమిత్తము పిలువబడినవారమని గ్రహించినచో వ్యక్తిగతముగాను సామూహికముగాను కొన్ని అవకాశములను సృష్టించుకొని, మన మనస్సులను నూతనపరచుకొని ఆధ్యాత్మిక జ్ఞాపికలపై దృష్టిపెట్టి ఇక్కడ మనము

ఎవరము ఏమైయున్నామనే విషయాలను గూర్చి అన్వేషిస్తాము.

**1కొరింథి 11:24,25 మరియు యోహాను 14:26 చదువుడి. క్రీస్తు మన కొరకు ఏమి చేసెనో ఎందువలన మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనవలెను? అది కాకుండా నిజమైన ప్రాముఖ్య విషయము వేరొకటి ఉన్నదా?**

దేవుని యొక్క గత కార్యములను మరియు ఆయన బయలుపరచిన విషయాలను నిరంతరము మనము జ్ఞాపకముంచుకొని దేవుడు నిర్దేశించిన మార్గములలో నడచుకొనని యెడల భవిష్యత్తులో మనము చేయవలసిన పరిచర్యకు అవసరమైన ప్రేరణ మనకు లభించదు. "దేవుడు మనలను గత కాలములో ఏవిధముగా నడిపించాడో మరచిపోతే తప్ప, భవిష్యత్తును గూర్చి మనము భయపడవలసిన పనిలేదు" -ఎలెన్ జి వైట్, జీవిత పాఠములు పుట 196.

**మన జీవితాలలో దేవుడు గత కాలములో ఏవిధముగా పనిచేసెనో, నడిపించెనో జ్ఞాపకముంచుకొనుట ఎంతైనా అవసరము. నేడు దేవుని నిజమైన ప్రేమ ఆయన సన్నిధికి సంబంధించిన అనుభవము అనుదినము మనము ఎందుకు కలిగియుండాలి?**

## గురువారం — అక్టోబరు 16

## యోర్దానుకు అటు ప్రక్క

**"ఆయన సముద్రమును ఎండిన భూమిగా జేసెను. జనులు కాలి నడకచే దాటిరి. అక్కడ ఆయనయందు మేము సంతోషించితిమి" (కీర్తన 66:6).**

బైబిలు చరిత్రలో ఒక నూతన శకమునకు సూచనలుగా ఎఱ్ఱ సముద్రమును మరియు యోర్దాను నదిని దాటుటనే ఆ రెండు సంఘటనలు నిలిచియున్నవి. ఆ రెండు సంఘటనలు కూడా చిహ్నముల రూపములో సూచనలిచ్చే ప్రాధాన్యత కలిగినవి. (కీర్తన 66:6; 114:1-7 మరియు 2రాజులు 2:6-15 చూడుడి). పాతనిబంధనలో ఈ రెండు సంఘటనలను జత చేసి ఎన్నో వాక్యములు వివరించుచున్నవి. ఎఱ్ఱ సముద్రము మరియు యోర్దాను నది కొంత భాగములు నడిచి వెళ్ళే దారిగా ఎండిపోవడమనే ఆ దృశ్యములో మానవుల ఊహలకు అందని భావమును గుర్తించడమైనది. కీర్తన 66లో కీర్తనకారుడు తన జీవితములో దేవుని యొక్క విమోచన కార్యము ఏవిధముగా సంభవించెనో వివరిస్తూ ఆ చారిత్రాత్మక సంఘటనలైన ఎఱ్ఱ సముద్రమును, యోర్దాను నదిని ఇశ్రాయేలీయులు దాటిన విషయాలను ఉదాహరణలుగా తీసుకొని దేవుని కొనియాడి స్తుతించెను (కీర్తన 66:16-19).

కీర్తన 114 కూడా ఆ రెండు సంఘటనలను ముడి పెట్టి అనగా కీర్తనాకారుడు ఆ వృత్తాంతములు సంభవించిన కాలము మధ్య తేడాను చూడలేకపోవుట వలన కాదు గాని అవి వేదాంతపరమైన ప్రాధాన్యతను పంచుకొనిన దానిని బట్టి వాటిని ఉదాహరణలుగా తీసుకొనెను. ఆ రెండు సంఘటనలు ఇశ్రాయేలీయులు యొక్క హోదాలో మార్పు తీసుకొని రాగలిగే రీతిలో అవి తోడ్పడినవి. ఒకసారి బానిసత్వము నుండి స్వాతంత్ర్యమునకు

నడిపింపబడుట రెండవసారి ఇశ్రాయేలీయులు సంచారము చేయుచు సొంత భూమి మరియు, సొంత దేశములేని స్థితిలో ఉన్న వారికి అవి అనుగ్రహింపబడుటకు రెండవ సంఘటన సహాయపడుట అనునవి సామాన్య చిహ్నములు కావు. కీర్తనకారుడు రచించిన కీర్తనలలో ఎఱ్ఱ సముద్రమును యోర్దాను దాటి వెళ్ళుట ఉదాహరించి అవి ఇశ్రాయేలు యొక్క హోదాను ఎట్టి మార్పునకు సహాయపడెనో అట్లే తన జీవితములో కూడా హింసకు, పేదరికమునకు నిస్సహాయ స్థితిలో అవమానము ఎదురైనపుడు అతనికి దేవుడు కలుగజేసిన రక్షణ, క్షేమము, గౌరవము జ్ఞాపకము చేసుకొని దేవునిని కొనియాడుతూ ఆ కీర్తనలు వ్రాసెను.

యెహోషువ గ్రంథములో ఉదాహరింపబడినట్లు ఏలియా కూడా పరమునకు ఎత్తబడినపుడు యోర్దాను వద్ద అద్భుతము జరిగెను. ఏలియా యోర్దాను దాటుట ద్వారా తన జీవితములో గొప్ప మార్పు సంభవించింది. ఏలియా పరలోకమునకు ఎత్తబడెను. ఈ మార్పు ఎలీషాకు చాలా ముఖ్యము. అతడు ప్రవక్తకు సహాయకుడుగా వెంబడించెను (1రాజులు 19:21) తరువాత ఎలీషా ప్రవక్త ఆయెను. (2రాజులు 2:22).

**మత్తయి 3:16,17; మార్కు 1:9 చదువుడి. ఈ నూతన నిబంధన రచయితలు యోర్దాను నదిని గూర్చిన ఆధ్యాత్మిక భావమును, సాంకేతిక చిహ్నముగా ఎట్లు సూచించెను?**

యేసు ఈ లోకములో ఇశ్రాయేలీయులకు పరిచర్య చేసెను. ఎఱ్ఱ సముద్రమును యోర్దాను నదిని దాటిన అనుభవము యేసునకు కలదు. మరణశాసనము ముగిసిన తరువాత ఐగుప్తు నుండి పిలువబడెను (మత్తయి 2:14-16) అరణ్యములో 40 దినములు శోధింపబడెను (మత్తయి 4:2) యేసు తన వ్యక్తిగత జీవితమునుండి బహిరంగ సేవ చేయుటకు మారిన సమయములో ఇశ్రాయేలీయులు అరణ్యములో 40 సంవత్సరములు సంచరించినట్లు, ఆయన 40 దినములు అరణ్యములో బహిరంగ సేవలో 40 దినాలు శోధింపబడెను. యేసు యోర్దానులో బాప్తిస్మము పొందెను (మత్తయి 3:16,17; మార్కు 1:9).

హెబ్రీ 3-4లో యోర్దాను దాటి కానానులో ప్రవేశించిన సంఘటన క్రైస్తవులు విశ్వాసము ద్వారా విశ్రాంతిలోనికి ప్రవేశించుటకు సాదృశ్యముగా ఇవ్వబడెను.

**శుక్రవారం** **అక్టోబరు 17**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, "పితరులు మరియు ప్రవక్తలు" పుస్తకములో నుండి "యోర్దానును దాటి వెళ్ళుట" పుట 483, 484 చదువుడి.

ఇశ్రాయేలీయులు కానాను దేశములోనికి ప్రవేశించుటకు చేసిన వారి ప్రయాణ అనుభవాలను గూర్చి జాగ్రత్తగా అధ్యయనము చేసినచో ముఖ్యముగా యెహోషువ 3,4 అధ్యాయాలు చదివితే, వారు యోర్దాను దాటి అటు వైపు వెళ్ళకముందు వారి సిద్ధపాటును గూర్చి వ్రాయబడిన విషయాలు కనిపిస్తాయి. యోర్దాను దాటి వాగ్దాన భూమిలోనికి

ప్రవేశించుటకు వారు పొందిన తర్ఫీదు విషయములో, వారి హృదయము, మనస్సు పెట్టి వారికి యెహోవా దేవుడు నేర్పిన పాఠాలను మరొకసారి జ్ఞప్తికి తెచ్చుకోవాలి. ఆ విధంగా మనము చదివినచో మన కొరకు ఆయన ఏమి ఏర్పాటు చేసెనో, దేవుని వాక్యము ఏమి బోధిస్తుందో, దేవుని వాక్యము చదువుట ద్వారా ఆసక్తికరమైన విషయాలను అర్థము చేసుకొనగలము" –ఎలెన్ , జి వైట్, ఎస్ డి ఎ కామెంటరీ సంపుటి 2, పుట 994.

"నవీన ఇశ్రాయేలీయులు పురాతన ఇశ్రాయేలు ప్రజలకన్నా దేవునిని మరచి విగ్రహారాధనవైపు తిరిగిపోయే ప్రమాదకరమైన స్థితిలో ఉన్నారు. అనేక విగ్రహాలను నవీన ఇశ్రాయేలీయులు పూజిస్తున్నారు. సబ్బాతును గైకొనుచున్నామని ప్రకటించుకొనేవారు సహితము విగ్రహారాధన చేసే ప్రమాదములో చిక్కుకొనుచున్నారు. విగ్రహారాధనకు వ్యతిరేకముగా ఉండమని పురాతన ఇశ్రాయేలును దేవుడు హెచ్చరించెను. ఒకవేళ విగ్రహారాధన శోధనను జయించలేకపోయిన యెడల దేవుని యొక్క ఉగ్రతకు, శాపమునకు గురవుదురు. అయితే వారి పూర్ణ హృదయముతోను, పూర్ణ ఆత్మతోను, పూర్ణ శక్తితోను దేవునిని ప్రేమించిన యెడల ఆయన వారిని విస్తారముగా దీవించును. వారికి ఆహారము మరియు ఇతర విషయాల్లో కొదువుండదు. వారి గుడారముల నుండి రోగమును, ఆపదలను తీసివేయును" –ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 1, పుట 609.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. అద్భుత రీతిగా యోర్దాను నదిని దాటిన విధానమును గూర్చి మీ సబ్బాతుబడి తరగతిలో చర్చించండి. అద్భుతకార్యమును ఏవిధముగా వివరించగలవు? నేడు అటువంటి అద్భుతాలను దేవుడు ఎందుకు చేయుటలేదు?
2. ఆధ్యాత్మిక విషయాలను మరచిపోకుండా ఏ ఆచరణాత్మకమైన పద్ధతులను మీ సబ్బాతుబడి తరగతి సభ్యులకు సూచించగలరు? మనము దేవునితో బలమైన బాంధవ్యమును కలిగి యుండాలంటే గత కాలము నాటి అనుభవములను గుర్తుంచుకొని ఎట్లు ముందుకు సాగిపోగలము?
3. దేవుడు మనకు తన రాజ్యములో అనుగ్రహించబోవు విశ్రాంతిని గూర్చి వాగ్దానము చేసియుండగా, దానిని ముందుగానే రుచి చూచి తెలుసుకొనునట్లు మనము వారంవారం హాజరగుచున్న సబ్బాతు విశ్రాంతి ఎట్లు సహాయపడగలదు?

❄✶❄